క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాల పరిశీలన



మల్హర్: మండలంలోని తాడిచర్ల వెల్మలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు సెంటర్‌లో ఉన్న రైతులతో మాట్లాడారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు, ప్రభుత్వ నింబంధనలు పాటించాలని సూచించారు. వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి కురిసిన వర్షం కారణంగా తడిన ధాన్యం కుప్పలను ఆరబోసుకోవాలని వివరించారు. తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునే విధంగా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అకాల వర్షం.. అపార నష్టం

కాటారం: మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షం రైతులను నిండా ముంచింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షార్పణం అయింది. రైతులు ముందస్తుగా ధాన్యం కుప్పలపై టార్పలిన్లు, పరదాలు కప్పినప్పటికీ ఫలితం లేదు. కొత్తపల్లితో పాటు పలు కొనుగోలు కేంద్రాల్లో వరద నీటికి ధాన్యం కొట్టుకుపోయింది. సోమవారం ఉష్ణోగ్రతలు పెరగడంతో రైతులు తడిసిన ధాన్యం ఆరబెట్టుకున్నారు. పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, పలువురు డైరెక్టర్లు పలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి, శివమార్కండేయ ఆలయంలో ఏకాదశ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం నాల్గోరోజు వైభవంగా ముగిశాయి. భద్రకాళి దేవస్థానం అర్చకులు గణేష్ ఆత్రేయ శర్మ, దుర్గాసాయి శర్మ, ప్రద్యుమ్న శర్మ, అచ్యుత్ శర్మ, సాయి ప్రణీత్‌శర్మ, సాయిరాజేష్ శర్మ, దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య షష్టి సుదర్శన హోమం, చండీహోమం, పూర్ణాహుతి, ధ్వజారోహణం, చక్రస్నానం కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాశ్ దంపతులు పండిత సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్, ఆలయ అర్చకులు మార్త రాజ్‌కుమార్, తాటి రమేశ్, చిందం కర్ణాకర్, గ్రామస్తులు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సదాశివుడు, చంద్రమౌళి, భక్తులు పాల్గొన్నారు.

స్వల్ప ఘర్షణలు

రేగొండ: మండలంలోని భాగిర్తిపేట పోలింగ్ కేంద్రంలో ఓటర్లను ఓటింగ్ హాల్‌లోకి పంపించే క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న ఎస్సై రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని గొడవ సద్దుమణిగేలా చర్యలు చేపట్టారు.

అంకుషాపూర్‌లో..

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ పోలింగ్ కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఓటర్లకు పార్టీ కార్యకర్తలు బహిరంగంగానే ప్రచారం వలే పార్టీ గుర్తుకు ఓటు వేయాలని సూచించగా గొడవకు దారి తీసింది. స్థానికులు నచ్చజెప్పడంతో సర్దుమనిగింది.

విద్యుదాఘాతంతో గేదెల మృతి

కాటారం: విద్యుదాఘాతంతో మూడు గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలోని రేగులగూడెం, మేడిపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రేగులగూడెంకు చెందిన పిట్టల మహేశ్ రెండు గేదెలు, మేడిపల్లిలో ఓ రైతుకు చెందిన గేదె పశుగ్రాసం నిమిత్తం గ్రామ శివారులోని పొలాల్లోకి వెళ్లాయి. విద్యుత్ వైర్లు తెగిపడి ఉండటంతో ప్రమాదవశాత్తు వాటికి తాగిలి షాక్‌తో మృతి చెందాయి. ఒక్కో గేదె విలువ రూ.30 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకున్నారు.

వెంకటాపురం(ఎం): బూర్గుపేటలో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు



గోవిందరావుపేట: పోలింగ్ కేంద్రంలో వృద్ధులకు సహాయం చేస్తున్న గ్రామాధికారులు



వెంకటాపురం(కె): కొండాపురంలో పోలీసు పహారా..



వెంకటాపురం(ఎం): గన్నీసంచులపై నడుచుకుంటూ వెళ్తున్న ఓటర్లు



ఏటూరునాగారం: చిన్నబోయినపల్లిలో బందోబస్తును పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ





వాజేడు: అనారోగ్యంతో ఉన్న మహిళతో ఓటు వేయించిన తహసీల్దార్



వాజేడు: ఓటు విలువ చెప్పిన దివ్యాంగుడు సృజన్



వాజేడు: అయ్యవారి పేటలో బారులుదీరిన ఓటర్లు



వాజేడు: ట్రాక్టర్‌పై వచ్చి ఓటు వేసి వెళ్తున్న కోయవీరాపురం గ్రామస్తులు



ఏటూరునాగారం: ఏటూరునాగారం పోలింగ్ స్టేషన్ వద్ద పోలీసుల బందోబస్తు

ముగిసిన పోలింగ్

- ఏజెన్సీ కావడంతో ముందే ముగిసిన పోలింగ్
- పలుచోట్ల బురదలోనే ఓటర్ల క్యూ

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలీసుల పటిష్ట బందోబస్తు నడుమ ఏజెన్సీ ప్రాంతంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే ఏజెన్సీ ప్రాంతంలో ముందుగానే పోలింగ్ ముగిసింది. ఆదివారం రాత్రి కురిసిన వర్షం కారణంగా పలు పోలింగ్ కేంద్రాల ఆవరణ బురదమయంగా మారడంతో ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. కేంద్రాల్లో వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



వెంకటాపురం(కె): ఆలుబాక పోలింగ్ బూత్‌లో బారులుదీరిన ఓటర్లు

వెంకటాపురంలో 71 శాతం పోలింగ్

వెంకటాపురం(ఎం): మండల వ్యాప్తంగా 71.05శాతం పోలింగ్ నమోదు అయినట్లు తహసీల్దార్ సదానందం తెలిపారు. మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ కుటుంబసభ్యులతో కలిసి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి లక్ష్మీదేవిపేట పోలింగ్ కేంద్రం ఆవరణ బురదమయంగా మారడంతో పోలింగ్ కేంద్రానికి వెళ్లేందుకు అధికారులు గన్నీ సంచులు ఏర్పాటుచేశారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వెంకటాపురం, లక్ష్మీదేవిపేట పోలింగ్ కేంద్రాలను ఎస్పీ శబరీష్ పరిశీలించారు. ఆయన వెంట ములుగు డీఎస్పీ రవీందర్, వెంకటాపురం ఎస్సై చల్లా రాజు ఉన్నారు.

4 గంటలకే క్లోజ్..

ఏటూరునాగారం: నక్సల్స్ ప్రభావిత ప్రాంతం కావడంతో ఏజెన్సీలోని ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో పార్లమెంట్ ఎన్నికలు ఉదయం 7గంటల నుంచి 4 గంటల వరకే పోలింగ్‌ను జరిపారు. మండలంలో సమయం ముగిసే వరకు 69శాతం పోలింగ్ నమోదైనట్లు సెక్టోరియల్ అధికారి అశ్విన్ తెలిపారు. ఐలాపురంలో 72శాతం నమోదైంది. వృద్ధులు, దివ్యాంగుల కోసం ట్రైసైకిళ్లు, తాగునీటి వసతిని కల్పించారు. విద్యుత్ సరఫరా నిరంతరం జరిగేలా లైన్ ఇన్‌స్పెక్టర్ కొండ సమ్మయ్య సిబ్బందితో పోలింగ్ బూత్‌ల వద్ద పర్యవేక్షించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతం కావడంతో అడిషనల్ ఎస్పీ సదానందం, సీఐ రాజు, ఎస్సైలు గుర్రం కృష్ణప్రసాద్, తాజొద్దీన్ ఆధ్వర్యంలో ఎన్నికలు మండలంలో సజావుగా జరిగాయి. రూట్ ఆఫీసర్లు వారి సెక్టార్ పరిధిలోని ఈవీఎంలను తరలించారు. తరుచూ పోలీసులు అన్ని పోలింగ్ స్టేషన్లను మాటరింగ్ చేస్తూ ఎన్నికలను సజావుగా జరిపించారు.

వృద్ధులకు, దివ్యాంగులకు ఆసరా

వాజేడు: మావోయిస్టులు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించడంతో పోలీసులు భారీ ఎత్తున భద్రత కల్పించారు. వాజేడు మండలం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు కావడంతో దండకారణ్యం గుండా మావోయిస్టులు ప్రవేశించి ఎన్నికలకు విఘాతం కల్పించవచ్చని భావించిన పోలీసులు సరిహద్దు గుట్టలు, అడవుల వెంట భారీ ఎత్తున భద్రత కల్పించారు. పోలింగ్ రోజుకు ముందే బలగాలు అప్రమత్తమై ఎక్కడికక్కడ మోహరించాయి. దీంతో సోమవారం వాజేడు మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి ఘర్షణలు లేకుండా జరిగాయి. మండలంలో ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ క్రమేపీ పుంజుకుంది. మండల వ్యాప్తంగా ఉన్న 27పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూశారు. స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించడంతోపాటు వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉంచారు. వృద్ధులను, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కోసం కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మంచానికే పరిమితమైన కాకర్ల పూడి సృజన్ స్వయంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసి ఓటు విలువను చాటి చెప్పాడు. ఇదిలా ఉండగా.. పలువురు నూతన ఓటర్లు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. వాజేడు జెడ్పీటీసీ తల్లడి పుష్పలత మండల కేంద్రంలో ఓటు హక్కు వేశారు.

పోలింగ్ 75.64 శాతం

వెంకటాపురం(కె): మండలంలో 32 పోలింగ్ బూత్‌ల్లో సాయంత్రం నాలుగు గంటల వరకు 75.64శాతం ఓటింగ్ నమోదైంది. కాగా మండలంలోని సూరవీడు పోలింగ్ బూత్‌లో వీవీప్యాట్ ఎర్రర్ రావడంతో 40 నిమిషాల పాటు పోలింగ్ నిలిచిపోయింది. అధికారులు వెంకటాపురం మండల కేంద్రం నుంచి కొత్త వీవీప్యాట్ తీసుకొచ్చి అమర్చడంతో పోలింగ్ ప్రారంభమైనది. లక్ష్మీనగరం గ్రామంలోని 37వ పోలింగ్ బూత్‌లో సాయంత్రం 4గంటల సమయంలో వీవీ ప్యాట్ మొరాయించడంతో పోలింగ్ గంట పాటు నిలిచింది. వీవీ ప్యాట్ మార్చడంతో పోలింగ్ తీరిగి కొనసాగింది. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు, పోలీసు బలగాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్ల పర్యవేక్షించాయి. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 34వ పోలింగ్ బూత్ లో, రంగ రాజాపురం కాలనీలో 42వ పోలింగ్ బూత్ లో వృద్ధులు, దివ్యాంగులకు పంచాయతీ సిబ్బంది తదితరులు సహకారం అందించారు.



గోవిందరావుపేట: నాలుగు నెలల పాపతో ఓటు వేసేందుకు వచ్చిన బాలింత

మండలంలో 67.19శాతం

గోవిందరావుపేట: మండలంలో పెద్ద సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీయువకులు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. సాయంత్రం 4గంటలకు ఓటింగ్ ముగిసే సమయానికి మండలంలో 67.19శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కుటుంబ సభ్యులతో కలిసి చల్వాయిలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మండలంలో 73.51శాతం

కన్నాయిగూడెం: మండలంలోని 11గ్రామ పంచాయతీల పరిధిలో 14బూతుల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం కొంత మందకొడిగా కొనసాగిన ఎన్నికల పోలింగ్ మధ్యాహ్నం పుంజుకుంది. మొత్తం 14బూతుల్లో 9,746 మంది ఓటర్లు ఉండగా.. 7,521మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 73.51శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. ఓటింగ్ అనంతరం ఈవీఎంలను ఎస్సై సురేష్ పోలీస్ బందోబస్తు మధ్య కేటాయించిన ప్రదేశాలకు తరలించారు.

65.03 శాతం ఓటింగ్ నమోదు

మంగపేట: మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో 39,000 మంది ఓటర్లు ఉండగా 23,452 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 04 గంటల వరకు ఓటింగ్ ముగిసే సమయానికి 65.03శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎండ నుంచి ఉపశమనం కోసం పోలింగ్ కేంద్రాల్లో టెంట్లు వేసి తాగునీటి సౌకర్యం కల్పించారు. ఏటూరునాగారం ఏఎస్పీ మహేష్ బాబాసాహెబ్ పర్యవేక్షణలో సీఐ రాజు, ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఆదివారం రాత్రి భారీ వర్షం పడటంతో ఉదయం నుంచి వాతావరణం చల్లగా ఉండటంతో ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. కమలాపురంలో ఈవీఎం మొరాయించడంతో అధికారులు సరిచేశారు. దీంతో పోలింగ్ అరగంట ఆలస్యమైంది.

18 జీపీల్లో ప్రశాంతం

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి జిల్లా పోలీస్ అధికారుల సూచన మేరకు ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.



వాజేడు: పోలింగ్ కేంద్రం వద్ద వైద్య సిబ్బంది



వాజేడు: వృద్ధురాలికి సాయం చేస్తున్న సిబ్బంది



తాడ్వాయి పోలింగ్ బూత్‌లో ఓటర్ల క్యూ..



గోవిందరావుపేట: చల్వాయిలో ఓటువేసిన పైడాకుల అశోక్ దంపతులు



వెంకటాపురం(ఎం): వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తీసుకొస్తున్న సిబ్బంది



వెంకటాపురం(కె): రంగరాజాపురంలో..



మంగపేట: మంగపేట పోలింగ్ కేంద్రంలో..



గోవిందరావుపేట: బుస్సాపూర్ గ్రామంలో..



వెంకటాపురం(కె): జిల్లా పరిషత్ పాఠశాలలో..



ఏటూరునాగారం: పోలింగ్ బూత్‌లో విధుల్లో అధికారులు



ఏటూరునాగారం: చిన్నబోయినపల్లి పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న వైద్య సిబ్బంది



ఏటూరునాగారం: పోలింగ్ సిబ్బంది కోసం వంట చేస్తున్న జీపీ సిబ్బంది



ఏటూరునాగారం: వీల్‌చైర్‌లో వృద్ధురాలని తీసుకొస్తున్న సిబ్బంది



మంగపేట: వాడగూడెంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న అధికారులు



కన్నాయిగూడెం: ఓటు వేయడానికి బారులుదీరిన ఓటర్లు



ఏటూరునాగారం: తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరుతున్న వివిధ పార్టీల నాయకులు



మంగపేట: బోరునర్సాపురంలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో బారులుదీరిన ఓటర్లు

బాధిత కుటుంబాలకు పరామర్శ

టేకుమట్ల: మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన సంగి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. సంగి నినన్, సంగి లెనిన్, రత్నాకర్, సంగి రవివర్మ, సదానందం, శ్రీకాంత్, రాజశేఖర్, పవన్, భిక్షపతి, పాల్, మధు, విజయ్, రాజు, అరుణ్, రాజు, విష్ణు, రాజ్‌కుమార్, మహేందర్, వినోద్, వసంత్ ఉన్నారు.

గర్మిళ్లపల్లిలో..

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన గీద లోహిత్‌రెడ్డి నానమ్మ రంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను లోహిత్‌రెడ్డి బాల్య మిత్రబృందం సోమవారం పరామర్శించి రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి రవీందర్, కారుకూరి మారయ్య, భిక్షపతి, గాదం రమేష్, తోడేటి శంకర్, సోమిడి లింగమూర్తి, లైశెట్టి శంకర్, గీద సుమన్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్, రఘు, మడిపోజు ఉమా, కొమురయ్య, మహేందర్, నల్లబెల్లి రాజు, మేరుగు రాజు, కృష్ణ, కాసగాని రమేష్, నిడిగొండ సంతోష్, యాంసాని సంతోష్, రాజేందర్ ఉన్నారు.



దుబ్యాలలో పరామర్శిస్తున్న నాయకులు



గర్మిళ్లపల్లిలో..

ఆర్థిక సాయం

కన్నాయిగూడెం: ఇటీవల చికిత్స పొందుతూ మృతి చెందిన తిప్పనపల్లి రాము దహన సంస్కరణలకు ముప్పనపల్లి సహాయ నిధి టీమ్ సభ్యులు అబ్బు సతీష్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం రూ.1,7000 అందించారు. కార్యక్రమంలో తిప్పనపల్లి విజయ్, కిరణ్, రాజు, గంగరాజు, వెంకటేష్, మహేష్, ప్రవీణ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు